# ఆనాడు అండమాను దీవుల్లో—

**తోట వెంకటాద్రి**

*(ఈ కథ నిజంగా జరిగింది. రామన్న జీవితంలోని విషాదపూరితమైన అనుభవాల్లో యిదొకటి. ఇవాళ రామన్న మా ఊళ్లో ఉన్నాడు. మళ్లీ యుద్ధం వస్తుందా బాబయ్యా? అని అడుగుతూంటాడు అప్పుడప్పుడు. అలా అడిగినప్పుడు అతని కళ్లలో గోచరించే శూన్యం నన్ను భయపెడుతుంది—రచయిత)*

కటిక చీకటి. ఒక గబ్బిలం చీకటికీ మాటికీ, కడ్డీలగుండా, లోపలకు, బయటకు చక్కర్లు కొడుతోంది. బైట పహారా ఇస్తున్న సాయుధులైన సెంట్రీల పదఘట్టనలు గుండెల్లో భయంకరంగా ప్రతిధ్వనిస్తున్నాయి. ఒక సైనికుడు అరగంటకోసారి వచ్చి, గదులలోపల బ్యాటరీ లైటు వేసి పరీక్షిస్తున్నాడు.

లోపలనుండి బహు బాధాకరమైన మూలుగు శబ్దాలు బైటకు బలవంతంగా నెట్టబడుతున్నాయి. బ్యాటరీలైటు సైనికుడు ఆరవవద్దని అతికఠోరంగా ఆజ్ఞాపిస్తున్నాడు.

శరీరాలమీద కొరడాదెబ్బలు పొంగి, రక్తం క్రమ్మి యెఱ్ఱగా కనబడుతున్నాయి లైటు వెలిగించినపుడల్లా. కొన్నిచోట్ల నెత్తుటి చారలు అట్టకట్టుకొని ఉన్నాయి. పదునుతో మొనదేలిన శూలాలతో పొడిచినట్లు, దెబ్బలు బాధిస్తున్నాయి ఆ శరీరాల్ని. నాలుగు రోజుల నుండి గుక్కెడు మంచినీళ్ళయినా త్రాగడానికి లభించడం లేదు. గొంతుకెండిపోయినై. నాలుకలు తడిఆరి పిడచకట్టుకుపోయినై. అగ్నిపర్వత-అంతర్భాగంలోలాగు ఆకలి కడుపుల్లో కళకళ ఉడుకుతోంది. తలలు గిర్రున తిరుగుతున్నాయి. కొందరు ఆ కటిక నేలమీద, శోషవచ్చి, స్పృహ దప్పి పడిపోయారు. మృత్యుదేవత అక్కడ తన వికృతరూపంతో వికటాట్టహాసం చేస్తున్నట్లు ఉంది. అతనా అంతులేని బాధను, మానవాతీతమైన ఓర్పుతో సహిస్తూ, దీర్ఘమైన నిట్టూర్పులు విడుస్తూ, ఒకమూల కూర్చుని ఉన్నాడు. విషాద యోచనాపరంపరలు ఒకదాని వెనుక నొకటి అతని తలలో ప్రవేశిస్తున్నాయి. అంతరాత్మ అతన్ని తెగవేధిస్తోంది.

"రామన్నా! వాళ్ళు విగారు. ఆ రాక్షస ముండాకొడుకులు మనల్ని బతకనియ్యరు. మీ దేశం వొదిలేసి యెందుకొచ్చావోయ్ యిక్కడకు నువ్వు?"

"నువ్వెలా వచ్చావో నేనూ అలాగేవచ్చాను. మనబోటి వాళ్లకు ఒక ఊరూ, ఒక దేశం యేంటి సా? నీతో పాటే కష్టమో సుఖమో పడతాను."

"అవునుకాని వాళ్లు నిన్నే మనసనుకుంటా. నేను చచ్చిపోతే మీ చెల్లెలూ పిల్లా..." అతని కన్నుగవ చెమ్మగిల్లింది. "నువ్వు చచ్చిపోతే, నేను ఒడ్డున కూర్చొని యికలిస్తుంటానా? అంతద్రోహం నా చేతకాదు, సా! నీలాటివాణ్ని పోగొట్టుకొని, నేనుమాత్రం బ్రతికెందుకు!"

"అలాకాదు రామన్నా! యిద్దరం పోతే వాళ్లగతి యేమవుతుంది?"

"యేంటి సా, అలా అంటావ్? అలా అనకూడదు. అంతకూ యేదైనా మీదుమిక్కిలి జరిగితే యంగమ్మను, లీని సంరక్షించే బాధ్యత నాది. ఇదిగో చేతులో చేయి." సా నేత్రాలు అశ్రుపూరితాలయినై.

సా చాలా మంచివాడు. బర్మావాడయితే మాత్రం యేం! అతనంత మంచివాణ్ని, రామన్న పుట్టింది లగాయితు, ఇంతవరకూ చూడలేదు. రంగూన్‌నుండి తాను పోర్టుబ్లయర్ వచ్చిన కొత్తలో, యెక్కడో యింత కూలీనాలీ చేసుకొని, స్థిమితం లేకుండా జీవించేవాడు. తన దేశస్థులు తననుగూర్చి అంతగా పట్టించుకోలేదు.

యంలో 'అమీబా'వలెనే 'పెరమిసియం'కూడా 'ద్విఖండనక్రియ'కు లోనవుతుంది. వెంటనే, మనం ''పెరమిసియం' కూడా అమరజీవేనని సహజంగా నిర్ణయిస్తాం. కాని, దానికి పూర్తి వ్యతిరేకం. నీకూ, నాకూ మృత్యువు ఎలా తప్పదో, దానికీ అంతే. ఎందులో వున్నదీ రహస్యమంతా? అమీబావలె అనవరతంగా విభజించుకుంటూ, పునర్విభజించుకుంటూ సాగిపోలేదు 'పెరమిసియం'. ఒకానొక దశలో తప్పనిసరిగా అంతరాయమేర్పడుతుంది. పరిశీలించిన మీదట దీనిలో కొంత కాలానికి 'మాంద్యం' లాగా కనబడే జాడ్యం బయలుదేరుతుందని తేలింది. దానితోనే అది మరణిస్తుంది. ఈదశ ప్రతి 'పెరమిసియం'కు వచ్చి తీరుతుంది. అమీబాకు అమరత్వాన్ని ప్రసాదించిన 'అనిర్వచనీయమైన శక్తి' పెరమిసియంలో లోపించిందని స్పష్టమయింది. లోపించటానికి కారణమేమిటో మనం పరిశీలించాలి. ప్రతి 'పెరమిసియం' ఒక రకమైన వ్యాధితో బాధపడుతుందని జీవ శాస్త్రజ్ఞులు తెలియచేశారు. సామాన్య పరిభాషలో చెప్పాలంటే 'ప్రేమకు సంబంధించిన వ్యాధి' అనవచ్చు. దీని కీలకమంతా దాని పునరుత్పత్తి క్రమంలోనే వుంది. అస్పష్టంగానైనా సరే, 'జాతిభేద' చిహ్నాలు పెరమిసియంతోనే ప్రారంభమయినవి. పునరుద్భవానికి ఒక పెరమిసియం చాలదు. రెండు కావలసివచ్చినయి. పెరమిసియంలలోగల ఈ లక్షణాన్ని 'సంయోగం' (కాంజుగేషన్) అని అంటారు. వీటిలో నున్న సంయోగక్రమం క్లిష్టంగా వుంటుంది. ఒక పెరమిసియం 'న్యూక్లియస్' లో కొంతభాగం రెండవ పెరమిసియంలోకి పోతుంది. అలాగే రెండవదానిలోని 'న్యూక్లియస్'లో భాగం మొదటి దాంట్లోకి పోతుంది. దాని అర్థం, వానిలోని 'క్రొమాటిన్' పదార్థాన్ని పరస్పరం ఇచ్చి పుచ్చుకుంటయి. ఇందువల్ల వాటికే సౌఖ్యం కలిగినా సమాన నిష్పత్తులలోనే కలుగుతుంది. ఈ రెంటిలో తల్లీ, తండ్రీ అంటూ వేరుపరచటానికి వీలులేదు. అర్థనారీశ్వర రూపమేమో! ఈ విధంగా యిచ్చి పుచ్చుకోవడం జరిగిన తర్వాతనే 'పెరమిసియం' అమీబావలె ద్విఖండన క్రియకు లోనయి విభజన, పునర్విభజనలు పొందుతుంది. పెరమిసియం'లోని ఈ విచిత్ర దశను 'సౌత్ గేట్ లెబొరేటరీ' వారు ఫిలిం తీశారు.

కాబట్టి, అమీబాలోని 'ద్విఖండన క్రియకు భిన్నంగా 'పెరమిసియం' ఒక నూతన విధానాన్ని ప్రవేశ పెట్టిందని స్పష్టమయింది. తెగ వృద్ధి పొందటానికి ఒకటి బదులు రెండు జీవులు అవసరమయినవి. ఇక్కడే ఒక తమాషా ప్రశ్న వస్తుంది.'ఈ మార్పు అభివృద్ధిసూచనయేనా?' అని. 'ప్రేమ'తో మరణించటంకోసం 'పెరమిసియం' తన 'అమరత్వాన్ని' త్యాగం చేసిందని మనం నిర్ణయించుకోవాలి. ఇది అభివృద్ధేనా? ఏమో?

# చావని సంతానం

తారాస్వామి

ఆకారం లేని
అనంతకోటి సంతానం,
నా శరీరపు ప్రాకారాల్లో
పుట్టి, పెరిగి
గుట్టలవుతున్నయ్.

హాయి లేని నాలోని
ఈ హాహాయిలంతా
సాగిస్తున్న ఘోషలకు,
ఊగిపోతున్నయ్
బలుపెక్కిన నా అస్థిపంజరపు
ఉక్కు గోడలు కూడా.

ఆకలి, ఈ నా పిల్లల ఆకలి
ఏ కాలానికి తీరలేదు; తీరబోదు.

అప్పటికీ నా పిల్లలు చావరు;
నా జీవిత కాలంలో ఎప్పటికీ చావరు.
కరువులు కాటకాలు రానీ,
ఉరుమేఘాలతో తుఫానులు వీచనీ,
అప్పటికీ నా సంతానం చావదు.

పుట్టుకతోనే పుస్తె కట్టాను,
పుట్టుకతోనే నా యెదలో
పుట్టిన చిట్టి హృదయానికి;
క్షణ క్షణానికి నా హృదయం
గర్భ పరపరలను దాలుస్తూ,
అనంతకోటి సంతానాన్ని
అందించింది; ఇంకా
అందిస్తున్నది.

అటువంటి పరిస్థితుల్లో, సాతో పరిచయం కలిగింది; పరిచయం స్నేహంగామారి, ఆ స్నేహం వాళ్లిద్దరినీ రెండు శరీరాలూ, ఒక గుండెతో నడుపుతూంది. తనకు అతనితో పాటు, నెల జీతం మీద పని కుదర్చడంలో సాయే సహాయం చేశాడు. అప్పట్నుంచీ, అతని యింట్లోనే, రామన్న నివసించడం ప్రారంభించాడు.

సాభార్య యాంగ్. భర్తవంటిది. రామన్నను 'అన్నయ్యా' అని పిల్చేది. అతన్ని యెన్నడైనా పల్లెత్తుమాటఅని యెరుగదు. కాకినాడ తీసికెళ్లి చూపిస్తానన్నాడు రామన్న ఆమెతో అనేక సార్లు. భార్యా భర్తలు అతన్ని యెంతో బలవంతం చేసేవారు వివాహం చేసుకోమని. ఆ ఊసు యెత్తినపుడల్లా, అతను వారికి జవాబివ్వ కడుపుబ్బ నవ్వించేవాడు.

సా కూతురు లీ. తొమ్మిదేండ్ల బాలిక. తన విశ్రాంతి కాలంలో లీతో కాలం గడిపేవాడు. లీ తనకు చదువు చేర్పేది. ఆపిల్లదగ్గర చదువుకోవడం, యెత్తుకొని బజార్లు తిప్పడం, రామన్నకి సరదా. చిలిపితనం సూచించే ఆ చిన్న కళ్లూ, తీయని మందహాసం చిందులు తొక్కే గులాబి మొగ్గలాంటి ఆ చిన్ని పెదిమలూ, ఎలుకతోకలాగు నవ్వు పుట్టించే ఆ సన్నని జడా- రామన్నను బలే ముద్దు గొలిపేవి.

రామన్న కళ్ళలోకి నీరు ఎక్కింది :—

తన ఆలోచనల్ని ఒకదానిపై కేంద్రీకరించబోతున్నాడు. అంతరాత్మ అటకాయించి అడుగుతుంది: "వాళ్లేమై పోయ్యారు" అని. సా తనకు కనబడతాడో లేదో! ఆ నిస్సహాయ, నిస్పృహ పరిస్థితుల్లో, తగ్గని ఆ నరకబాధల్లో, మృత్యుదేవత యెదుట, సానుగురించి, అనంతమైన ఊహాలోకంలో సంచరిస్తున్నాడు రామన్న.

పైనుండి అగ్నివర్షం కురిసింది. మారణ ఆయుధాల భీకరనినాదాలకు అండమానుదీవులు అదరిపోయినై. జైలుప్రక్కఆసుపత్రి ధ్వంసమయింది. పగిలిపోయిన ముక్కలు లేచి నీళ్ళల్లో పడ్డాయి.

ఒక్కొక్కదృశ్యం కళ్ళకు కట్టుతోంది:

శత్రువిమానాలు వాలినై. వాళ్ల నౌకలు హార్బరులో లంగర్లు దింపినై. జపానువాళ్ళు దిగారు. పసుపు పచ్చగా పొట్టిగా ఉన్నారు. ఊరుమీదపడ్డారు. కనపడినవాణ్నల్లా క్రూరంగా హింసించడమో, నిర్దాక్షిణ్యంగా నరకడమో జరిగింది. అమానుషంగా, అమాయికలైన అబలలను బలవంతంగా చెరస్తున్నారు. ఇండ్లల్లో కనబడిన వస్తువుల్ని దౌర్జన్యంగా లాక్కుపోతున్నారు. వాళ్ళ కత్తికి యెదురు కత్తి లేకుండా పోయింది. తానూ, సా పనిచేసే చోటికివచ్చారు.

రామన్న కళ్లు రోషకషాయితం అయినై. చతికిలబడి కూర్చున్నవాడల్లా, గొంతుకూర్చుని కుడిచేతిని మోకాలిమీదుగా చాచాడు. తీక్షణంగా కిందికి చూస్తున్నాడు.

"ఏయ్! కదిల్తే చస్తారు. ఆగండట్లా!" తుపాకులు గురిపెట్టబడ్డాయి: 'మీ యజమాని ఎక్కడున్నాడు?''

"లేడు! ఒక నెల క్రిందటన్నే కలకత్తా లేచిపోయాడు కుటుంబంతో సహా!" సా జవాబు చెప్పాడు.

"వాడేమన్నా డబ్బు దాచాడా ఇక్కడ?"

"కూలివాళ్ళం మాకేం తెలుస్తుంది బాబూ!" రామన్న అన్నాడు.

"తెలియదూ?" కొరడా అతని వీపు మీద ఛళ్లుమంది.

"మమ్మల్ని కొట్టితే యేం లాభం బాబూ! అన్నెం పున్నెం తెలియనోళ్ళం" సా ప్రార్థించాడు.

"ముందు వీణ్ని కట్టెయ్యండిరా!" ఆజ్ఞాపించాడు జాపనీస్ కార్పొరల్.

సాను పెడరెక్కలు విరిచి కట్టేశారు. తీసుకపోతున్నారు ఎక్కడికో. 'రామన్నా!' అని మాత్రం చిట్టచివరి సారిగా సా.

రామన్న వణకిపోతున్నాడు. 'సా' అంటూ నోరు తెరిచాడు.

"అరేయ్! వీడి పని యిప్పుడు గాదులే వీడు ఇండియన్" అన్నాడు కార్పొరల్.

అతన్ని వాళ్లు యేవేవో పిచ్చిపిచ్చి ప్రశ్నలడిగేరు. అమాయక జీవియైన రామన్న తడబడుతూ, భయకంపితుడై యేదో రకంగా జవాబిచ్చినా, తనివి తీరని జపాన్ సైనికులు అతన్ని తీవ్రంగా హింసించారు. రామన్నకు స్పృహ తప్పింది. తెప్పరిల్లేసరికి జైయిల్లో ఉన్నాడు వెల్లికింతల పండుకొని.

ఇప్పటికి నాలుగు రోజులయింది. నాలుగు రోజులూ నాలుగు సంవత్సరాలుగా గడిచాయి. తానిక జీవిస్తాననే ఆశ లేదు రామన్నకు. తాను చనిపోయినా సా బ్రతికితే? సాను వాళ్లు యేం చేశారు? చంపేరా? పాపం! అతనేం తప్పు చేశాడు? అతని సంగతి చెప్పేవారెవరు? ఎవరిని అడుగుతాడక్కడ? తానూ, సా కన్పించకపోతే యాంగూ, లీ యెంత హడలి పోతున్నారో! ఇద్దరూ చస్తే పాపం! వాళ్లకిక దిక్కెవరు? ఈ తోడేళ్లు యింకా వాళ్ళను యేం చేశారో!

రామన్న చతికిలబడి నిట్టూర్పులు విడుస్తూ అలాగే ఆలోచిస్తూ ఉన్నాడు.

తెల్లవారింది, కొంచెం పొద్దుకూడా ఎక్కింది. తలవని తలంపుగా తలుపు తెరవబడింది. యమకింకరుడిలాగు ఒక సైనికుడు లోనికి ప్రవేశించాడు.

"ఏయ్! మీలోయెవరైనా పిండిమర నడిపే వాళ్లున్నారా?" జైలు మార్మోగింది.

రామన్న గుండెలో అదోలాగు అనిపించింది. ఛటుక్కున లేచాడు.

"బాబూ! సా అనేవాడికి పిండిమర నడిపించడం వచ్చు. మేమిద్దరం అందులో పనిచేసే వాళ్ళం. అతన్ని పిల్పించుకోండి."

రామన్న బుర్ర వడిగా పనిచేయ దొడగింది. ఒక సన్నని సంతోషావేశం అతనిలో ప్రవేశించింది. సా పిండిమర నడిపిస్తాడు. అతన్ని ఎక్కడున్నా వీళ్ళు పిల్పించుకుంటారు. ఈ పిశాచాల దయకు కతడు పాత్రుడౌతాడు. యాంగ్‌ను, లీని కలుసుకుంటాడు మళ్లీ. సుఖంగా జీవిస్తాడు యెప్పటి మాదిరిగా.

రామన్న తన ప్రాణమిత్రుణ్ణి కాపాడగలిగానని తృప్తిపడ్డాడు. చిన్న నవ్వు అతనిముఖాన్ని కప్పింది. నలుదిక్కులూ పారచూశాడు.

మరి తన గతో? తాను మరణించినా ఫరవా లేదు. సా, అతని కుటుంబం క్షేమంగా ఉంటే తన జీవితకార్యం నెరవేరినట్లే, తాను ధన్యుడైనట్టే.

నలుగురు ఆ కుటుంబంలో. తాను వారి జాతి వాడు కాకపోయినా, అంతకంటె యెక్కువగా చూచుకొన్నారు—రామన్న లేడు. సా కన్నీరు కార్చాడు. యాంగ్ దుఃఖిత అయింది. లీ యేడుస్తుంది. తనను గూర్చి వాళ్ళు అనేకంగా చెప్పుకొంటున్నారు.

సా పిండిమరలో పనిచేస్తుంటే, తన విడుదల కోసం ప్రయత్నించడూ? తప్పకుండాను. తాను రెండురోజులు బ్రతికుంటే, సాను చూడగలననుకొన్నాడు రామన్న. తల తాకట్టుపెట్టయినా తనను సా విముక్తి చేస్తాడు.

రామన్న మళ్లీ ద్వారంవైపు దృష్టి నిగిడ్చాడు. ఫెడేలున తలుపు తెరుచుకుంది. ఇందాక వచ్చిన సైనికుడు లోన ప్రత్యక్షమయ్యాడు.

"ఏయ్! యిదుగో! నిన్నే! నీకు పిండిమర నడిపించడం తెలుసు గదా!" కొంచెం నవ్వేడు సైనికుడు.

"నాకంటే సా అనేవాడికి బాగా తెలుసు బాబూ! అతన్ని పిలిపించమని చెప్పాగా!"

"వాడెక్కడ జచ్చాడో! నువ్వు రాజల్దీ!"

శుష్కించిన దేహం, లోతుకు పీక్కుపోయిన కళ్లూ, తొట్రుపడే కాళ్లూ, సా యేమయినాడో అన్న బరువెక్కిన హృదయం, నిలకడలేని తలంపులూ- దెబ్బలు కనబడకుండా, పైపంచ కప్పుకొని, ఆదుర్దాగా, ఆ యమలోకం నుండి బైటబడ్డాడు రామన్న.

జైలు దిబ్బ దిగుతూ నలువైపులా చూశాడు. సముద్ర తరంగాలు రమ్మని పిలుస్తున్నాయి. మామిడిచెట్లు విసిరిన మందమారుతం చల్లగా వంటికి తగిలి, కొంత సేద తీర్చింది.

చిన్న చిన్న అడుగులు వేసుకుంటూ దిబ్బ దిగేడు. "పదుపు తొరగా" అంటూ సైనికుడు అదలిస్తున్నా డతన్ని.

కన్పిస్తున్న ప్రతి మనిషీ సాలాగే కన్పిస్తున్నారు రామన్నకు. సా ఉంటే అతన్ని యెందుకు విడుదల చేస్తారు. సా లేడు. అతన్ని యీ క్రూరులు బలిదీసుకున్నారు. మనస్సు పరిపరి విధాల పోతుంది. ఎదురైన వాడినల్లా అడిగాడు: "సా ఉన్నాడా!" అని. వారు తెలియదంటే మాకు తెలియదన్నారు. మనస్సు మనస్సులో లేదు. ఆందోళన మితిమీరుతుంది. పోనీ యాంగన్నా కనబడవచ్చు.

అదిఒక చిన్న పిండి మర. నలుగు రైదుగురి కంటే యెక్కువమంది అందులో పనిచేయలేరు.

సా, తానూ యిద్దరూ అందులో పనిచేసేవాళ్లు. ధనధనమని చక్రం తిరుగుతుంది. ఒక గొట్టం డబ్బాలో పిండి కక్కుతుంది. స్విచ్ బోర్డు వైపు కన్నెత్తి చూశాడు. సా లేదు. కన్నీరు డబ్బాలో పడింది.

సైనికుడు బస్తాతో పిండి పట్టించుకొని దాటగానే, యెనిమిదిమంది రామన్న చుట్టూ మూగేరు.

"సా యెక్కడున్నాడు మీకు తెలుసా?"

వచ్చినవాళ్ళు రామన్న దుస్థితిగాంచి కన్నీరు పెట్టేరేగాని, అతని ప్రశ్నకు జవాబెవ్వరూ యివ్వలేదు.

"సింగూ! యిట్రా! యీ కాసిని బియ్యంపిండి ఆడించు. మర ఆగటానికి అది తిప్పు. నడవటానికి యిది. పిండయింతర్వాత అదుగో ఆ స్విచ్చి పైకి నెట్టు. పవరు నష్టం ఆగిపోద్ది. నే నిప్పుడే వొస్తా." శరవేగంతో దూసుకు పొయ్యాడు రామన్న.

సా యిల్లు బావురు మంటోంది. అరటిచెట్లు, కొబ్బరిచెట్లూ దుఃఖిస్తూ అతన్ని ఆహ్వానించినై. పూల మొక్కలు వాడిపోయి ఉన్నై. బొప్పాయి చెట్టు విరిగి పడిఉంది. గడప మీద కాలు మోపాడు. శూన్యదేవత అతని కెదురయింది. ఇల్లంతా అల్లకల్లోలంగా ఉంది. లీ పుస్తకాలన్నీ చినిగి చిందరవందరంగా పడిఉన్నై. పగిలిపోయిన పటాల అద్దాల ముక్కలు తళతళ మెరుస్తున్నై. సా కుటుంబం భక్తితో అనుదినమూ పూజించే తమ యిలవేల్పు గౌతమబుద్ధుని చిత్రం మెడమీదగా చీరబడి బురదగుంటలో పడిఉంది. సా ఖుషీగా తన ప్రేయసితోనూ, ముద్దుల లీ తోను తీయించుకొన్న ఫోటో చిన్న చిన్న తుంపులు చేయబడిఉంది.

అతనికి ఆ యింట్లో కాల్నిలువలేదు. గిరక్కున వెనక్కు మరలేడు.

"వేలూ! సా కన్పించాడా నీకు?"

"యింకెక్కడి సా రామన్నా! అతన్ని అప్పుడే..." కన్నీళ్ళు తుడుచుకున్నాడు వేలు.

వళ్ళు జలదరించింది. కళ్ళు చీకట్లుకమ్మినై. హృదయంలో తుఫాను చెలరేగింది. పెదవులదరాయి. కన్నీరు వలవలకారింది. తానుచూస్తున్నదంతా తలక్రిందులుగా కన్పిస్తుంది రామన్నకు. "సా! నిన్నువాళ్ళు జెయిల్లో పెట్టారేమో ననుకున్నా. ఇలా అయిపొయ్యావా, సా, చివరికినువ్వు! నోరూ వాయిలేని మనం వాళ్లనేమన్నామని, కనికరం లేకుండా చంపారు. ఎప్పటికైనా మన ఉసురు తగలకుండా ఉంటుందా వాళ్లకూ"

"రామన్నా? కొంచెం ఓపికపట్టు"

"ఇంకేం ఓపిక వేలూ! సా నారెండవప్రాణం. అతను లేనప్పుడు నేను మాత్రం ఉండి ఎందుకు? నేనూ చచ్చి పోతాను."

"అలాకాదు రామన్నా! యిద్దరూ పోతే వాళ్లగతి యేమవుతుంది?"

అతనికేదో చప్పున జ్ఞాపకం వచ్చింది.

"అయితే అతని భార్య యాంగ్ సంగతి తెలుసా నీకు?" గడగడా అడిగేశాడు రామన్న వేలును.

"యేమో! రామన్నా! చాలామంది ఆడవాళ్లను, తీసికెళ్లి అదుగో ఆ గుబ్బదిగువ మైదానం ఉందే, అక్కడ ఉంచారట. ఎవడెళ్లగలడురా అక్కడికి? యీ పాపాత్ముల మూలాన బెర్లేరు పట్నం నరకం అయింది."

రయ్యిన రామన్న నడుస్తున్నాడు. మూడు నిముషాల్లో దిబ్బదిగి మైదానంలో పడ్డాడు.

సముద్రతీరాన సైనిక శిబిరాలున్నై. ఆ పక్కనే, దీనాననలై, దిక్కూ, మొక్కూ, లేకుండా, యెందరో స్త్రీలు కూర్చుని ఉన్నారు. వాళ్లను సమీపిస్తున్నాడు రామన్న.

"ఎవడవ్‌రా నువ్? అగక్కడ!" రైఫుల్ గురిచూశాడు ఒక సైనికుడు.

రామన్న చేతులెత్తి, వారిదగ్గరకు నెమ్మదిగా నడిచాడు. తన బొడ్లోనుండి, ఒక కార్డు తీసి చూపించాడు.

"సరే! యేం కావాలి నీకు?" తుపాకి దింపాడు జపాన్ రాక్షసుడు.

"మా ఆడవాళ్లున్నారు బాబూ యిక్కడ." విన్నవించుకొన్నాడు రామన్న.

"సరే పద చూచుకుందువు గాని" రామన్నను వెంబడించాడు సైనికుడు.

జాలిగొలిపే ఆ అనాథ స్త్రీసమూహంవైపు, పరీక్షానేత్రాల్తో చూస్తున్నాడు. గుండె దడదడ కొట్టుకుంటోంది.

"లీ! లీ!"

ఒక్క క్షణంలో లీ వచ్చి అతని చేతుల్లో వాలింది. ఆ పిల్లను గట్టిగా తన హృదయానికి హత్తుకున్నాడు. లీ గుండెలు పగిలేటట్టు యేడువ దొడగింది అతన్ని వాటేసుకుని. రామన్న కాంతి విహీనమైన నయనాలు లీ తలమీద వర్షించాయి.

"అమ్మేది లీ? అమ్మేదీ"?

లీ జవాబు చెప్పలేక మరీ బిగ్గరగా యేడ్చింది. ఆ దృశ్యం చూచి, ఆ జపాన్ జాతిగుండె కూడా చలించింది.

"రామన్నా! యాంగ్ యీ దుర్మార్గుల వాతబడి నిన్ననే మరణించింది." స్త్రీలలోనుండి, ఒక విషాదధ్వని వచ్చి అతని కర్ణభేరికి తగిలింది.

రామన్న లీని యెత్తుకున్నాడు; సైనికుడి దగ్గర సెలవు తీసుకున్నాడు: తిరుగు మొహం పట్టాడు.

# ★ చూపులు కలిశాయి ★

డి. వి. ల.

"సిగిరెట్టు చూస్తోంటే నాకో సంగతి జ్ఞాపకం వస్తోంది."

"ఏసంగతి? ఎప్పటి బాపతు!"

"మొన్న మొన్న లే!"

"అంటే?"

"సుమారు సంవత్సరం క్రితం మాట."

"చంపావు, ఏమిటి అసలు గొడవ?"

"అఁ...ఏంలేదులే. చెబితే చిన్న గ్రంథమై ఊరుకుంటుంది."

"అయితే త్వరగా బైట పారెయ్యి. ఆలస్యం అమృతం విషం అన్నారు పెద్దలు"

"అంత ఖంగారు ఎందుకంటా?"

"ఊ...ఊ... మొదలెట్టు."

"అబ్బే ఏంలేదు. ఆరోజున బొగ్గు బస్సులో బయలుదేరానా-ప్రక్కనే వెళ్లాడా ననుకో."

"వెధవ చెప్పడంలా ఉంది-ఆరోజు అంటే ఏరోజు? ఎప్పుడు? ఎక్కడ? ఎందుకు?"

"వినేవాడికి చెప్పేవాడు లోకువ - వెధవ ప్రశ్నలు-ఏరోజు బయలుదేరిందీ ఎక్కడ జ్ఞాపకం ఉంటుందీ?"

"ఇంతకీ చంపక చెప్పు, బస్సుప్రక్కన నుంచున్నవాడివి జారిపడ్డా నంటావు."

"అబ్బే! ఘటాన్ని సవ్యంగానే స్టేషన్‌కి చేరేశాను."

"అయితే ఏం జరిగింది?"

"ఏం జరుగుతుంది బొగ్గు బస్సుకి-మితిమీరి భుజిస్తే అజీర్ణవ్యాధి చక్క వస్తుందన్నారు. అసలే బొగ్గు బస్సు-అందులో జనం ఎక్కువై కుచేల సంతానంలా ఇరుప్రక్కలా వ్రేళ్లాడుతుంటే ఓవర్‌లోడు ఐ టైరు పేలిపోయింది."

"సరే అప్పుడేమైంది?"

"ఎల్లాగో రాత్రి ఒంటిగంటకు అంటే మర్నాడు క్రింద లెక్కలే, స్టేషనులో పడ్డాను."

"వింటున్నాను."

"టిక్కెట్టు కొనడం మొదలయిన విషయాలు ఎందుకుగాని రైలు ఎక్కాననుకో, మూడవ తరగతే లే."

"ఊ...మనకి అంతకంటె ఎక్కువ ఎందుకులే. టిక్కెట్టు కొనడం దగ్గరనుంచి మొదలెట్టి చెప్పావంటే నా ప్రాణాలు తీస్తావు. సరే... తరువాత."

"అప్పటికి నా స్థితి ఎట్లా ఉందో చెప్పద్దూ కొంచం."

"ఎట్లా ఉందేమిటి? గంటలమీద ఉన్నావా, నిముషాలమీద ఉన్నావా?"

"ఛ...ఛ. ఎంతమాట. శాస్త్ర సాహిత్య ధోరణి- పుస్తకాల పరిచయం, ఇత్యాదులు."

"మై గాడ్! 'స్థితి' అంటే చచ్చిపోయేటంత పని జరిగిందనుకున్నా."